# మావోయిస్టు పార్టీకి ఎదురుదెబ్బ

## 40 మంది క్యాడర్ లొంగుబాటు



2 లో

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
శనివారం, డిసెంబర్ 20, 2025 పేజీలు: 6











# పేరుమారిన 'గ్రామీణ ఉపాధి'

మహబూబ్‌నగర్ (ప్రజాజ్యోతి)

ఇప్పుడు గ్రామీణ ఉపాధి పథకం పేరు మా రింది. వికసిత్ భారత్ గ్యారంటీ ఫుడ్ రోజ్ గార్ అండ్ అజీవకా మిషన్ గ్రామీణ్ (విబిజి రామ్ జి)గా గురువారం లోక్సభలో విపక్షాల నిరస నల హోరు మధ్య బిల్లుకు ఆమోదం లభించింది. పేరొ క్కటే మార్చుకుంటే ప్రభుత్వాలు మారినప్పుడల్లా పథకాల పేర్లు మార్చడం మామూలేగా అని సరిపెట్టుకునే వీలుం ది. కానీ ఆపథకంలోని విధివిధానాలు మారిపోనుండ టమే ప్రస్తావించుకోవాల్సి ఉంది. ఎంతో మంది గ్రామీణ పేదలు ఉపాధి కూలీలుగా తమ జీవన విధానాన్ని విజయవంతంగా మార్పు చేసుకోగలిగారు. అంటే కొంతలో కొంత వద్దికగా ఐదువేళ్లూ వారి కుటుంబానికి నోట్లోకి చేరాయి. చాలా మంది పొలం పనులకు వెళ్లేవారు కూడా ఉపాధి కూలీకి వెళ్లి పొట్టపోసుకున్నారు. ఉపాధి కల్పన పథకం కొన్ని చిన్న చిన్న అంశాల్లో కాస్త వెసులుబాటు

- మిగతా 2లో..

### విపత్తు సమయంలో మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహణకు కార్యాచరణ

# ప్రణాళిక సిద్ధం చేయాలి



మహబూబ్‌నగర్ (ప్రజాజ్యోతి)

జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వరదలు, పరిశ్రమల ప్రమాదాల నివారణపై ఈనెల 22న నిర్వహించు మాక్ ఎక్సర్సైజ్ గురించి శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఎన్ డిఎంఏ

- మిగతా 2లో..

### యూరియా పంపిణీకి కొత్త

# డిజిటల్ నిబంధనలు

మహబూబ్‌నగర్ (ప్రజాజ్యోతి)

యూరియా పంపిణీని మరింత పారదర్శకంగా, నియంత్రితంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. యూరియా బుకింగ్ కోసం రూపొందించిన ఫర్టిలైజర్ యాప్‌ను ఈ నెల 22 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నారు. ఈ యాప్ ద్వారా రైతులు ముందుగా బుకింగ్ చేసుకుంటేనే యూరియా బస్తాలు పొందే అవకాశం ఉంటుంది. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌ను అడ్డుకోవడం, నిజమైన రైతులకు ఎరువులు సకాలంలో అందేలా చేయడం ఈ విధానానికి ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పేర్కొంది.

- మిగతా 2లో..



# పేరుమారిన 'గ్రామీణ ఉపాధి'

ఉన్నా గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందా యనే అంచనా ఉంది. గత 20ఏళ్లలోనూ గ్రామీణ మౌలిక వసతుల కల్పనలో గణనీయమైనమార్పులను గుర్తించి ఎప్పటికప్పుడు ప్రతిపాదనలు, అంచనాల మేరకు నిధుల కేటాయింపు వేగంగా జరిగి గ్రామాల అభివృద్ధి బాగా జరి గిందన్న అభిప్రాయం సర్వత్ర వ్యక్తమైంది. కొత్తగామహాత్మా గాంధీ పేరు స్థానే 'వీబి- జీరామ్' పేరిట మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త విధి విధానాలు రూపొందించింది. అవన్నీ గతంకన్నా భిన్నంగా ఉండడంతోనే అసలు చిక్కొచ్చిపడింది. ఉపాధి దినాలను 100నుంచి 125కి పెంచ డం బాగానే ఉంది. కానీ మిగిలిన షరతులన్నీ ఏమాత్రం మెరుగైన ఉపాధి కల్పించే స్థాయిలో లేవు. గతంలో మొత్త మంతా కేంద్రమే భరించేది. ఇప్పుడైతే రాష్ట్రాల వారీకొంత మేరకు కేంద్రం నిధులుసమకూరుస్తుంది. ఆ నిధులు న్నంతవరకే ఎలాంటి ఉపాధి పనులైనా జరిపించుకోవ చ్చు. రాష్ట్రాలకు నిధులు కేటాయింపు మేరకే పనులు జరి పించుకోవాలి. తప్పితే అంతకన్నా నిధులు ఎక్కువ అవస రమైతే ఆ సొమ్మును రాష్ట్ర ఖజానా నుంచే ఖర్చు పెట్టు కోవాల్సి ఉంటుంది. ఇవన్నీ పంచాయతీ అవసరాలకేఖర్చుచేయాలి. ఏమాత్రం తేడా ఉన్నా నిధులు ఆగిపోతాయి. వ్యవసాయ సీజన్లో 'ఉపాధి హామీ'కి హాలిడే ప్రకటించా లన్న నిబంధన కొత్తగా చేర్చాయి. గతంలో ఇలాంటి హామీలేనందున వ్యవసాయ కూలీలు ఎవరూ అందుబాటు లో ఉండేవారు కాదు. కొత్త విధానాన్ని బట్టి వ్యవసాయ కూలి పనులకు అవసరమైనంత మేరకు కూలీలు దొరకు తారు. ఇదొక్కటే మంచి మార్పు. గతంలో వ్యవసాయ కూలీలు దొరక్క కొత్తగా వచ్చేవారికి కూలిరేట్లు పెంచి తీసుకోవడంలో రైతులకు ఎక్కువ సాగు ఖర్చయ్యేది. అంతేకాదు కూలీలు దొరకని సందర్భంలో యాంత్రీక వ్యవసాయం వైపు రైతులు దృష్టి సారించారు. అంతకు ముందు ఈ ఉపాధి పథకం ఉనికిలోలేని సమయంలో గ్రామీణ ప్రాంతాల్లోకి యాంత్రాలొస్తేనే పేదలు ఉద్యమిం చేవారు. కొన్ని అధికార గణాంకాలుతీసుకుంటే పేదరికం

తగ్గిందన్నమాటకు ప్రత్యామ్నాయంగా గ్రామీణ ఉపాధి పథకాన్నే గుర్తుంచుకోవాల్సి వస్తుంది. అలాంటిది ఆ పథకానికి తూట్లు పొడవడానికి ఏ విపక్ష నాయకుడు కానీ రైతులు కానీ అంగీకరించరు. సర్పంచ్లనడిగినా ఇదే చెబుతారు. కానీ కేంద్ర పాలకులు రూపురేఖావిలాస్తాలతో సహా 'నరేగా'ను మార్చాల్సిందేననే ధోరణి వ్యక్తం చేస్తు న్నారు. ఈ పథకంలో అమలు క్రమంలో బయటపడిన డొల్లతనం కానీ, లోపాలు కానీ లేవని అనుకోలేం. అలా అని ఉపాధి పథకానికి 90శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వా లే సమకూర్చుకోవాలని ప్రతి పాదించడమంటే ఒక కాలు విరగ్గొట్టడమే అవుతుంది. నిధులుంటే సరే సరి. లేకుంటే ఆ పథకమూ, పథకం వల్ల కలిగే ప్రయోజనాల పరిస్థితి కుంటినడకే! తాజాగా ఉపాధి హామీ పథకం 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆ జీవికా మిషన్- గ్రామీణ్ (వి.బి జీరామ్)గా మారుతుంది. ఈ పథకానికి మంగళం పాడేందుకే పేరు మార్పు పథక విధివిధానాల మార్పు అని అధికార పక్షం అంటుందని కాంగ్రెస్తోదితర విపక్ష నేతలు విమర్శిస్తున్నారు. పేదల సంక్షేమం, ఉపాధి పెంపు కోసమే బిల్లును తాజాగా ప్రవేశపెట్టినట్లు ప్రభుత్వం చెబుతోంది. అధికార పక్షం చేసే అంశాలపై తనదైన శైలి లో కొన్నిటిని ప్రశంసిస్తూ, కొన్నిటికి ఆమోదముద్ర వేస్తూ వచ్చిన కాంగ్రెస్, ఎంపీ శశిథరూర్ మాత్రం ఆ పథకంలో మహాత్మాగాంధీ పేరును తొలగించడం, పథకానికి దాదాపు స్వస్తి చెప్పే ఆలోచనతో చేస్తున్న మార్పులని వ్యతిరేకిం చారు. గ్రామీణ పేదలకు జీవనోపాధి భద్రత, వలసల తగ్గింపు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి సాధన అనే మూలసూత్రాలతో అమలవుతున్న 'ఉపాధి'ని ఏక మొత్తంగా మార్పు చేయడం తగదని కాంగ్రెస్ ఎంపీలు ముక్త కంఠంతో ప్రభుత్వాన్ని కోరారు. కొత్తబిల్లు ప్రకారం కేంద్రం, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు 60:40 దామాషాలో ఖర్చులు భరించుకోవాలి. ఉత్తరాఖండ్ హిమా చల్ ప్రదేశ్, జమ్మూకాశ్మీర్తో సహా ఈశాన్య, హిమాలయన్ రాష్ట్రాలు మాత్రం 10 శాతం నిధులు సమకూర్చుకోవాలి. ఈపథకం అమలు పర్యవేక్షణ కేంద్ర గ్రామీణ ఉపాధి హామీ కౌన్సిల్, రాష్ట్ర గ్రామీణ ఉపాధి హామీ కౌన్సిల్లు పర్యవేక్షిస్తాయి. సాగు సీజన్లలో పరిస్థితులను బట్టి వాటిని రాష్ట్ర ప్రభుత్వాలే తాత్కాలికంగా నిలిపివేసుకో వచ్చు. మహిళలు, వృద్ధులు, పిల్లలకు ప్రత్యేక కూలీ రేట్లు ప్రభుత్వమే ప్రతిపాదిస్తోంది. దరఖాస్తు చేసుకున్న 15 రోజులోపల ఉపాధిని కల్పించలేని పరిస్థి తులలో వారికి రోజువారీ నిరుద్యోగభృతిని చెల్లించాల్సి ఉంటుంది. ఇలా కొన్ని కొత్త విధానాలను, అవకాశాలను వెలుసుబాటు చూపింది. ఏమయితేనేం కేంద్రం నిర్దేశించిన ప్రాధాన్య తలు ఈ పథకం స్వరూపం మారిపోయే అవకాశం ఉంటుందని పలువురు చేస్తున్న విమర్శల గూర్చి కేంద్రం పునరాలోచన చేయాల్సి ఉంటుంది.

## విపత్తు సమయంలో మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహణకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి

(నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ) డైరెక్టర్ సుధీర్ బాల్, తెలంగాణ ఫైర్ సర్వీస్ డైరెక్టర్ నారాయణరావు, సంబంధిత శాఖల అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లోజిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ వరదలు, పరిశ్రమల, రహదారుల ప్రమాదాలే కాక వివిధ రకాలుగా జరిగే విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, ముందు జాగ్రత్తలపై సంబంధిత శాఖల యంత్రాంగానికి పూర్తి అవగాహన ఉండాలన్నారు. వరదల సమయంలో ప్రజలను అప్రమత్తం చేయడం, వరద నీటిలో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి రిలీఫ్ క్యాంపులలో అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందన్నారు. వివిధ ప్రమాదాల్లో గాయపడ్డ క్షతగాత్రులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య బృందాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. విపత్తు సమయంలో నీటిపారుదల, విద్యుత్, రహదారుల, పోలీస్, వైద్య, పౌరసరఫరాల, తదితర శాఖల అధికారులు సమన్వయంతో పని చేసేందుకు ఏటా మాక్ ఎక్సర్సైజ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ.... జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ సూచనలు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వరదలు, పరిశ్రమ భారీ ప్రమాదాల సమయంలో అధికార యంత్రాంగం స్పందించాల్సిన తీరుపై మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించేలా కార్యాచరణ తయారు చేయాలని లైన్ డిపార్ట్మెంట్ అధికారులకు సూచించారు. ముఖ్యంగా కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,
రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీకి కొత్త డిజిటల్ నిబంధనలు

24 గంటల నిబంధన, ఆలస్యం అయితే పరిమితులుయాప్‌లో యూరియా బుక్ చేసుకున్న తర్వాత 24 గంటల్లోగా సంబంధిత డీలర్ వద్దకు వెళ్లి బస్తాలు తీసుకోవాల్సి ఉంటుంది. నిర్ణీత సమయంలోగా వెళ్లకపోతే, అదే బుకింగ్ రద్దయినట్టుగా పరిగణించి మళ్లీ 15 రోజుల వరకు కొత్తగా బుక్ చేసుకునే అవకాశం ఉండదు. అయితే రైతులు బుకింగ్ చేసిన ఒక గంట పూర్తైన తర్వాత నుంచే యూరియా బస్తాలను తీసుకోవచ్చని అధికారులు స్పష్టం చేశారు. దీని ద్వారా డీలర్ల వద్ద గందరగోళం తగ్గుతుందని, సమయపాలన మెరుగుపడుతుందని భావిస్తున్నారు.పంటల వారీగా యూరియా లిమిట్లుకొత్త విధానంలో భాగంగా ప్రభుత్వం పంటల ఆధారంగా యూరియా పరిమితులను కూడా నిర్ణయించింది.వరి పంటకు ఎకరాకు 2.5 బస్తాలుమక్క, ఇతర పంటలకు ఎకరాకు 3 బస్తాలుమిర్చి పంటకు ఎకరాకు 5 బస్తాలు వరకు మాత్రమే యూరియా అందజేయనున్నారు.ఈ లిమిట్ల ద్వారా అవసరానికి మించిన వినియోగాన్ని నియంత్రించి, అందరికీ సమానంగా ఎరువులు అందేలా చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. రైతులు యాప్ వాడకంపై అవగాహన పెంచుకుని, సమయానికి బుకింగ్ చేసుకోవాలని వ్యవసాయ శాఖ సూచిస్తోంది.

## మావోయిస్టు పార్టీకి ఎదురుదెబ్బ

మహబూబ్‌నగర్ (ప్రజాజ్యోతి)

మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సుమారు 40 మంది మావోయిస్టులు శుక్రవారం రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర స్థాయి కీలక నేతలు ఉండగా, కొందరు ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారిగా అధికారులు తెలిపారు. ఈ పరిణామం మావోయిస్టు ఉద్యమాన్ని తీవ్రంగా బలహీనపరిచిందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

ఈ సందర్భంగా లొంగిపోయిన మావోయిస్టులను మీడియా ముందుకు తీసుకువచ్చి, వారు ఎందుకు ఆయుధాలు వదిలి బయటకు వచ్చారన్న అంశాలను వివరించనున్నారు.

'ఆపరేషన్ కగార్'తో మావోయిస్టులపై ఉక్కుపాదం

మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్ కగార్' పేరుతో కఠిన చర్యలు చేపడుతున్న విషయం తెలిసిందే. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టుల ఉనికిని పూర్తిగా తొలగిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇప్పటికే ప్రకటించారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా జరిగిన ఎన్‌కౌంటర్లలో హిడ్మా, చలపతి, బస్వరాజ్, గణేశ్ వంటి అనేక మంది అగ్ర నేతలు మృతి చెందడం మావోయిస్టు సంస్థకు భారీ నష్టంగా మారింది.

అడవులను వీడి జనజీవనంలోకి మావోయిస్టులు

అగ్ర నాయకత్వం కోల్పోవడంతో మావోయిస్టు పార్టీ భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో చాలా మంది క్యాడర్ అడవులను విడిచిపెట్టి సాధారణ జీవితంలోకి రావడానికి ముందుకు వస్తున్నారు. తాజాగా ఒకేసారి ఇంత పెద్ద సంఖ్యలో లొంగుబాటు జరగడం మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బగా భావిస్తున్నారు

## పబ్బతి ఆంజనేయస్వామి ఆలయంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు





నగర్ కర్నూల్ : డిసెంబర్ 19ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓంనగర్ కాలనీలో గల శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో ధనుర్మాసం పురస్కరించుకొని
గత నాలుగు రోజులుగా ప్రతిరోజు శాస్త్రోక్తంగా గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు,తిరుప్పావై సేవా కాలం,పాశుర పఠనం,మహా మంగళహారతి, వివిధ నక్షత్ర హారతులు,కుంకుమార్చన,పుష్పార్చన వేదమూర్తులైన బ్రాహ్మణులచే నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు మాడభూషి అజయ్ కుమార్ శర్మన్ తెలిపారు. ఈనెల 30న ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం, వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజలు,జనవరి 11న, కుడారై ప్రసాద ఉత్సవం,జనవరి 13న,గోదాదేవి కళ్యాణోత్సవం జనవరి 14న, ధనుర్మాస పూజలు ముగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ ప్రత్యేక పూజలు భక్తులు పాల్గొనిఅమ్మవారి కృప పొందాలన్నారు.పూజలలో పాల్గొన్న భక్తులకు ప్రత్యేకంగా అమ్మవారి కుంకుమ,పుష్పాలు,తీర్థప్రసాదాలు ఆశీర్వచనం అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ ప్రాంత భక్తులు ధనుర్మాస వ్రత అవకాశాన్ని అధిక సంఖ్యలో పాల్గొనాలని,వివరాలకు 9441740951లో సంప్రదిం చాలన్నారు.ఈ కార్యక్రమంలో సాయి కీర్తన భక్తులు,మహిళలు,కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీలో నూతన సర్పంచుల చేరికలు




### -కాంగ్రెస్ పార్టీతోనే గ్రామ అభివృద్ధి సాధ్యం

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 19:**
కాంగ్రెస్ పార్టీలో నూతన సర్పంచులు చేరికలు శుక్రవారం రోజున అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలుఎర్రవల్లి మండలం తిమ్మాపురం గ్రామం నూతన సర్పంచ్ అభ్యర్థి ఇండిపెండెంట్ గా గెలిచిన కల్పన శంకర్ నాయుడు మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆధ్వర్యంలో శాంతినగర్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఇటిక్యాల మండలం సాతర్ల గ్రామ స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన అభ్యర్థి అనసూయమ్మ రాజేష్ అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఎర్రవల్లి మండలం బట్లదిన్నె గ్రామంలో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ బలపరిచిన అభ్యర్థి దేవమ్మ సర్పంచ్ గా గెలవడం జరిగింది ఈ సందర్భంగా సంపత్ కుమార్ ని శాలువాతో సత్కరించి అభినందనలు తెలపడం జరిగింది. ఉండవెల్లి మండలం మారమునగాల 1 స్వసంత్ర సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన రాంబాబు ఉపసర్పంచ్ టి ఆంజనేయులు కాంగ్రెస్







పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో అల్లంపూర్ మార్కెట్ చైర్మన్ దొడ్డప్ప వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్,మాజీ సర్పంచ్ సాతర్ల జై చంద్రారెడ్డి, ఇతర గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కంసాన్‌పల్లి నూతన సర్పంచ్ శ్రీనివాసుకు ఘన సన్మానం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాల్ రెడ్డి



**దామరిగిద్ద డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి):**
దామరిగిద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కే. బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కంసాన్‌పల్లి గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి శ్రీనివాసు ఘన విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం బాల్‌రెడ్డి నివాసంలో ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి ఈ విజయం నిదర్శనమని పేర్కొన్నారు. నూతన సర్పంచ్ శ్రీనివాసు గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఉదరి నర్సిములు వెంకటప్ప తులసిరామ్ రఘు తదితరులు పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# అమావాస్య సందర్భంగా క్యాతన్ పల్లిలో ఘనంగా వీరభద్రేశ్వర స్వామి రుద్రాభిషేకం

### - దామరగిద్ద కాంట్రాక్టర్ కోడ్లి శరణప్పఈశ్వరమ్మ



**దామరగిద్ద డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి):**
దామరగిద్ద మండల పరిధిలోని క్యాతన్ పల్లి గ్రామంలో అమావాస్య సందర్భంగా గ్రామ ఆరాధ్యదైవమైన శ్రీ వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి రుద్రాభిషేకం చేసి, అనంతరం విశేష అలంకరణతో ప్రత్యేక పూజలు జరిపారు. పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం నిర్వహించడంతో పాటు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ప్రతి సంవత్సరం అమావాస్య సందర్భంగా అన్నదాతగా నిలుస్తున్న దామరగిద్ద కాంట్రాక్టర్ కొడ్లి శరణప్ప ఈశ్వరమ్మ దంపతులు ఈ సంవత్సరం కూడా అన్నదానం ఏర్పాటు చేసి భక్తుల



మనసులను దోచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ పూజారులు జంగం శరణయ్య జంగం శివకుమార్ శివతేజ తదితరులు వేదోక్త మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడంలో గ్రామ పెద్దలు యువకులు భక్తులు సహకరించారు. అమావాస్య సందర్భంగా జరిగిన ఈ పూజా కార్యక్రమం గ్రామంలో భక్తి వాతావరణాన్ని నెలకొల్పింది.

# క్రీడాకారిణీలకు అంబాసిడర్స్ గా ధరఖాస్తులు ఆహ్వానం

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి)**



మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ - జిల్లా మహిళా సాధికారత కేంద్రం అధ్వర్యంలో భేటి బచావో-భేటి పఢావో పథకం అమలులో భాగంగా నేషనల్ లెవెల్ లో వివిధ క్రీడలలో గెలుపొందిన అమ్మాయిలు ధరఖాస్తు చేసుకోవాలని ఆడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశాల మేరకు జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి వెంకటేష్ శెట్టి తెలిపారు.నేషనల్ స్థాయిలో గెలుపొందిన అమ్మాయిలు ధరఖాస్తులను జిల్లా యువజన క్రీడ శాఖ కార్యాలయంలో ఈ నెల 30 తారీఖు వరకు ధరఖాస్తులు సమర్పించవలెను.

# ఎమ్మెల్యేను కలిసిన సర్పంచులు, వార్డు సభ్యులు

**అడ్డాకుల. డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి )**
బుధవారం జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచి విజయం సాధించిన అభ్యర్థులు గురువారం రాత్రి దేవరకద్ర ఏమ్మెల్యే మధుసూదన్ రెడ్డిని ఏమ్మెల్యే సొంత గ్రామమైన దమగ్న పూర్ గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గెలిచిన అభ్యర్థులను ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి షాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల పాల్గొన్నారు.



# ముదిరాజ్ సర్పంచులకు ఘనంగా సన్మానం

### - జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు

**దామరగిద్ద డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి):**
మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సర్పంచులుగా గెలుపొందిన 13 మంది ముదిరాజ్ వర్గానికి చెందిన సర్పంచులను జిల్లా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం ఉత్సాహంగా హర్షాతిరేకాలతో సాగింది. ఈ సందర్భంగా జిల్లా ముదిరాజ్ సంఘ నాయకులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం కృషి చేసే సర్పంచులకు సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ప్రజల నమ్మకంతో ఎన్నికైన సర్పంచులు గ్రామాల సమగ్ర అభివృద్ధికి నిరంతరం సేవలందించాలని కోరారు. ఇట్టి సన్మాన కార్యక్రమంలో తిలేరు గ్రామం పటేల్ శీను మోనాపురం గ్రామ సర్పంచ్ రవి దామరగిద్ద సింగిల్ విండో చైర్మన్ పుట్టి ఈద్దప్పతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు మండల నాయకులు సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# చేనేత రుణమాఫీ ప్రక్రియ వేగవంతం చేయాలి

## మ్యాడం రామకృష్ణ తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**గద్వాల డిసెంబర్ 19(ప్రజా జ్యోతి డివిజన్):**
గద్వాల జిల్లా కేంద్రంలో చేనేత కార్మికులతో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశం లో మ్యాడం రామకృష్ణ మాట్లాడుతూ,గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు ప్రకటించిన చేనేత రుణమాఫీ నీ తక్షణమే అమలు చేయాలని అట్టి ప్రక్రియకు సంబంధించిన పనులు వేగవంతం చేసి,తక్షణమే చేనేత రుణమాఫీ అయ్యేటట్లు జిల్లా చేనేత జౌళి శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని,తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ్యాడం రామకృష్ణ డిమాండ్ చేయడం జరిగింది.చేనేత కార్మికులకు రుణమాఫీ ప్రకటించి ఏడాదిన్నర గడుస్తున్న ఇప్పటివరకు రుణమాఫీ ప్రక్రియ నత్తనడక నడవడం చాలా బాధాకరమని,చేనేత కార్మికులకు బ్యాంకు అధికారుల నుండి రుణ వసూళ్ల కొరకు చాలా ఒత్తిడి చేస్తున్న సందర్భంగా చేనేత కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని,కాబట్టి చేనేత జౌళి శాఖ అధికారులు తక్షణమే ఈ యొక్క రుణమాఫీ ప్రక్రియ వేగవంతం చేసి,చేనేత కార్మికులను ఆదుకోవాలని అన్నారు.అదే విధంగా గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేతన్న భరోసా సంక్షేమ పథకం కూడా తక్షణమే కార్మికులకు లబ్ధి చేకూరే విధంగా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి,కార్మికులని



ఆర్థికంగా ఆదుకోవాలని వారు డిమాండ్ చేయడం జరిగింది.అదేవిధంగా చేనేత త్రిఫ్ట్ ఫండ్ పథకానికి సంబంధించిన అమౌంట్ కూడా ప్రతి నెల,నెలా వచ్చే విధంగా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో జడ్పీ మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎండి నిషాక్,చేనేత కార్మిక సంఘం నాయకులు పోతు వీరేష్,వీరన్న,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# వెల్లటూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా -సర్పంచ్ బెక్కెం సుజాతమ్మ

## - కీ"శే మాజీ ఎమ్మెల్యే బెక్కెం నరసింహా రెడ్డి తమ్ముడు కృష్ణారెడ్డి కోడలు బెక్కెం సుజాతమ్మ, ప్రతాప్ రెడ్డి సర్పంచ్ అభ్యర్థి

**చిన్నంబావి,డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండలంలోనే వెల్టూరు గ్రామంలో 919 ఓట్ల అధిక మెజార్టీతో గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ బెక్కెం సుజాతమ్మ, ప్రతాప్ రెడ్డి వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం లోని మూడో విడత సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందారు వెల్లటూర్ గ్రామ ప్రజలు నాపై ఎంతో నమ్మకంతో నన్ను సర్పంచిగా గెలిపించినందుకు గ్రామ ప్రజలకు సర్పంచ్ అభ్యర్థి బెక్కెం సుజాతమ్మ, ప్రతాప్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ వెల్టూరు గ్రామ అభివృద్ధికి బాటలు వేస్తూ ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా అని గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా అని సర్పంచ్ బెక్కెం సుజాతమ్మ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై తనపై విశ్వాసం ఉంచి గ్రామ సర్పంచ్ గా ఎన్నుకున్న ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు శుక్రవారం తన నివాసంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీటిని అమలు చేస్తానని తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్, సీసీ రోడ్లు, వీధి దీపాలు నూతన పింఛన్లు ఇందిరమ్మ ఇల్లు వంటి మౌలిక వసతుల మెరుగుదలకు ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. నేను ఏ సమస్య అయినా పార్టీలకతీతంగా పనిచేస్తానని



తెలియజేశారు నాకు ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలు వివిధ పార్టీల నాయకులు కూడా గెలుపు కొరకు సహకరించారు గ్రామస్తుల సహకారంతో గెలిపించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు అంతేగాక వెల్లటూర్ గ్రామ ప్రజలు నాకు ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేయకుండా గ్రామ అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి శక్తి వంచన లేకుండా పాటుపడి గ్రామస్తుల రుణం తీర్చుకుంటానని తెలిపారు.

# ప్రజలు అధికారం కాదు బాధ్యతలు ఇచ్చారు.

## వారి కోసం నిరంతరం పనిచెయ్యండి పార్టీ ప్రతిష్ట పెంచండి. సిపిఎం జిల్లా కార్యదర్శి జీ వెంకట్రామరెడ్డి

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి)**
సిపిఎం పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు గెల్పొందిన సందర్బంగా శుక్రవారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలో పార్టీ' కార్యాలయంలో ఘనంగా సన్మాంచారు ఈ సన్మాన సభలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జీ వెంకట్రామిరెడ్డి ప్రసంగించారు..ప్రజలకు ఇచ్చింది అధికారం కాదు బాధ్యతలు ఇచ్చారన్న విషయం మరువొద్దని నూతంగ గెల్పొందిన సర్పంచులకు ఉద్బోధించారు.సీపీఎం పార్టీ బలపరిచిన సర్పంచు అభ్యర్థులను గెలిపించిన ఉద్మలగిద్ద,ముస్తాపేట ,దేశాయిపల్లి, అయ్యవారిపల్లి ప్రజలకు ధన్యవాదాలు







తెలిపారు.గెల్పొందిన ఉద్మలగిద్ద గ్రామ సర్పంచ సత్యమ్మ గోపాల్,ముస్తాపేట్ గ్రామ సర్పంచ్ సరస్వతి అంజిలయ్య గౌడ్, దేశాయిపల్లి సర్పంచ్ లాలప్ప,అయ్యవారిపల్లి సర్పంచ్ అనంతమ్మ ఉప సర్పంచులు భీమప్ప,మహేంధర్ ల ను శాల్వాలు కప్పి అభినందనలు తెలిపారు , స్వీట్లు తినిపించారు .సీపీఎం పార్టీ తరపున నారాయణపేట జిల్లాలో 4 సర్పంచులు 2 ఉప సర్పంచులు శుభపరిణామమన్నారు ప్రజా ఉద్యమాలకు ఊతమన్నారు. సీపీఎం పార్టీ తరపున గెలిచిన సర్పంచులు గ్రామాలను ఆదర్శ గ్రామాలు తీర్చి దిద్దాలన్నారు..సర్పంచుల ఉప సర్పంచుల అభినందన సభలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, అంజిలయ్య గౌడ్ , బాల్ రామ్,ప్రసంగించారు.సీపీఎం జిల్లా నాయకులు, కాశప్ప, అరుణ్, మల్లేష్ తదితరులతో పాతు ఆయా గ్రామాల సీపీఎం నాయకులు పాల్గొన్నారు

# పెంట్లవెల్లి మండల కేంద్రంలో విజేత గ్రామాలు

**కొల్లాపూర్ డిసెంబర్ 19 ప్రజాజ్యోతి**

పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఉన్న గ్రామపంచాయతీలు 10 అందులో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఐదు గ్రామపంచాయతీ సర్పంచులు ఎన్నిక. మేజర్ గ్రామపంచాయతీ
1.పెంట్లవెల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి టిఆర్ఎస్ చిట్టమ్మ 1572 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు.
2.గోబలాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి టిఆర్ఎస్ మేడిపల్లి సరిత మెజార్టీ ఓట్లు 48.
3 సింగవరం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి టిఆర్ఎస్ విజయత. బాలరాజ్ గౌడు మెజార్టీ28 ఓట్లు
4.తడకల వారి తండా గ్రామపంచాయతీ అభ్యర్థి టిఆర్ఎస్ పరిశరాముడు మెజార్టీ.40. ఓట్లు
5.మాదస్వామి నగర్ గ్రామపంచాయతీ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజేత కే వెంకటస్వామి బిజెపి బీఆర్ఎస్ మద్దతుతో మెజార్టీ.43 ఓట్లు

కాంగ్రెస్ పార్టీ నుండి గ్రామాలలో నిలబడి గెలుపొందిన గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థుల గ్రామాలు.

1.జటప్రోలు గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సులిగిరి చంద్రమ్మ విజయత ఓట్ల మెజార్టీ150.
2.యంగంపల్లి తాండ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గోపీనాయక్ విజయత ఓట్ల మెజార్టీ 125 ఓట్లు
3.మంచాలకట్ట గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి విజయత ఓట్ల మెజార్టీ 30 ఓట్లు.
4. మల్లేశ్వరం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మదగం శిరీష విజయత ఓట్ల మెజార్టీ 63.
5. కొండూరు గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కేతురు ధర్మతేజ విజయత ఓట్ల మెజార్టీ 295.
పెంట్లవెల్లి మండల కేంద్రంలో రెండు పార్టీలు సమానంగా ఉన్న సర్పంచులు.

# రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం

## బిఆర్ఎస్వీ విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు డి శేఖర్

**కొల్లాపూర్ డిసెంబర్ 19 ప్రజా జ్యోతి**
పట్టణ కేంద్రం పీజీ కళాశాల లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మార్ఫ్ పోలోనియస్
దేశంలో ముందుకొస్తున్న విద్వేష రాజకీయాలు పౌరుల వ్యక్తిగత మత స్వేచ్ఛను భావ ప్రకటనా స్వాతంత్ర్యాన్ని సామాజిక న్యాయాన్ని దెబ్బతీస్తున్నాయని వివరించారు బిఆర్ఎస్వీ జిల్లా నాయకుడు డి.శేఖర్ అన్నారు.బిఆర్ఎస్వీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జరిగిన రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవ సందర్భంగా నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగం ఆమోదం పొందిందని ఆ రోజును రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు ప్రస్తుత పరిస్థితులలో రాజ్యాంగ మౌలిక స్వరూపాలైన లౌకిక ప్రజాస్వామ్యిక గణతంత్ర విలువలు నిర్వీర్యం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైనా ఉందని అన్నారు మతోన్మాదం నుండి దేశాన్ని దేశ ప్రజలను రక్షించుకోవాలని తెలిపారు దీనికి రాజ్యాంగం నుంచి స్ఫూర్తి పొందాలని కోరారు మత విద్వేషాల వలన దేశం పెద్ద ఎత్తున నష్టపోతుందని అది దేశ ప్రజలను మధ్యయుగాల కాలానికి తీసుకువెళ్తుందని అన్నారు. కావున మతాలకు అతీతంగా ప్రజలంతా రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ లౌకిక ప్రజాస్వామ్యిక వాతావరణాన్ని మరింత ఉన్నత స్థితికి తీసుకువెళ్ళాలని కోరారు. ఈ పనిని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని కోరారు విద్యార్థులు భారత రాజ్యాంగ ఆలోచన విధానాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో బిఆర్ఎస్వీ విద్యార్థి సంఘం నాయకులు జయ సాయి రాము స్వామి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల సమస్యలపై పోరాడితే కేసులా





**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా కేంద్రంలో తేదీ 17/12/2025 నాడు విద్యార్థి సంఘాలు సాయంత్రం ఏడు గంటలకు రాస్తా రోకో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర నిర్వహించాయి. బస్టాండ్లో విద్యార్థుల అందరికీ ఇతర ప్రాంతాలకు వెళ్లే వాళ్లకు ఆర్టీసీ బస్సులు లేనందున తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీంట్లో బాలికలు కూడా ఉన్నారు. రాత్రి 8 అయిన బస్సులు రావటం లేదు. దీన్ని గమనించిన విద్యార్థి సంఘాలు విద్యార్థులకు అండగా నిలబడి గ్రామాలకు వెళ్లే వాళ్లకు బస్సులు వెయ్యాలని డిమాండ్ చేశారు. ఎంత మాట్లాడినా ఆర్టీసీ డిపో మేనేజర్ బస్సులు పంపకపోవడంతో విద్యార్థులంతా ఆకలితో అలమటిస్తున్నారు. దీంతో వేరే గ్రామాలకు వెళ్లాల్సిన విద్యార్థులతో పాటు విద్యార్థి సంఘ నాయకులు %ూణూఖ% రాష్ట్ర నాయకులు సాయికుమార్, నరహరి లతోపాటు ఏబీవీపీ నాయకులు స్థానిక బస్టాండ్ దగ్గర రాస్తారోకో నిర్వహించారు. దీంతో విద్యార్థి సంఘ నాయకులైన %ూణూఖ% రాష్ట్ర నాయకులు సాయికుమార్, పవన్, ఏబీవీపీ నాయకులతో పాటు న్యూస్ కవరేజ్ కు వచ్చిన సాక్షి రిపోర్టర్ రాజేష్, జర్నలిస్ట్ శంకర్ లపై డిపో మేనేజర్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి నాన్ బెయిల్ కేసు నమోదు చేయించారు. కేసులో ఉన్న వారికి సమాచార%శీ% ఇవ్వకుండా అరెస్టు చేసి జైలుకు పంపడం దేనికి నిదర్శనం. స్వేచ్ఛను హరించడం కాదా.. ప్రశ్నించే గొంతుకులను బెదిరించడం కాదా. నారాయణపేట డిపో మేనేజర్ విద్యార్థులకు బస్సులు నడపడంలో చాలాసార్లు ఇబ్బంది పెడుతున్నారు. అనేకసార్లు ఆందోళన చేస్తే తప్ప విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించే అవకాశం లేదు. నారాయణపేటకు వచ్చే విద్యార్థులు డిపో మేనేజర్ తీరుతో అనేక రకాల ఇబ్బందులకు గత చాలా రోజులుగా గురవుతున్నారు. ఈ విధంగా చేయవద్దు అని విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తే వారిపై కేసులు నమోదు చేయించడం తగదు. ప్రజా పాలనలో ప్రశ్నించే వారిపై కేసులు పెట్టి జైల్లో పెట్టడం మంచి పద్ధతి కాదు. స్వేచ్ఛగా తమ కలంతో ప్రజా సమస్యలను వెలికి తీసే జర్నలిస్టుల చేతులకు కూడా సంకెళ్లు వేయడం ఎంతవరకు సమంజసం. దీనిని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నాం. విద్యార్థి సంఘ నేతలపై, జర్నలిస్టు లపై నమోదు చేసిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నాం. విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతున్నాం. వారి సమయానికి బస్సులు నడపాలని డిపో మేనేజర్ ను డిమాండ్ చేస్తున్నాము. వారి డ్యూటీ వాళ్లు సరిగా చేయకపోతే విద్యార్థులు ప్రజలు ప్రజాస్వామికవాదులు ప్రశ్నిస్తారు. ప్రశ్నించే వారిపై కక్ష సాధింపు చర్యలు చేపట్టడం మంచి సంస్కృతి కాదు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అధికారులు తాత్కాలిక సంఘటనగా చూడాలని కోరుతున్నాము.

## దళిత మాల అమ్మాయిపై లైంగిక దాడి చేసి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.**

దళిత అమ్మాయి పై లైంగికంగా దాడి చేసి హత్యకు గురిచేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని మాల మహానాడు విపనగండ్ల నాయకు లు డిమాండ్ చేశారు. మూసాపేట మండలం వేముల గ్రామంలో దళిత మాల కమ్యూనిటీ చెందిన అమ్మాయిపై హత్యాచార చేసిన దుండగులను తక్షణమే పట్టుకొని కఠినంగా శిక్షించాలని ప్రవళిక కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు మాల ప్రవళిక అడ్డాకుల భూతుపూర్ జాతీయ రహదారి 44 రోడ్డు పైన అమ్మాయిని లైంగికంగా దాడి చేసి అతి దారుణంగా హత్య చేసిన దుండగులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని మాల మహానాడు నాయకులు సూర్యనారాయణ జెట్టి. కేశవులు శుక్రవారం డిమాండు చేశారు. దళిత అమ్మాయిని ఈవిధంగా చేయడం సరికాదన్నారు. రైతు వేదిక దగ్గరకు విష్ణు అనే అబ్బాయి మాల ప్రవళిక అనే అమ్మాయినీ బాలవంతగా తీసుకెళ్ళి విష్ణు స్నేహితులు లైంగికంగా అతి ఘోరంగా లైంగికంగా వేధించి చంపడము దారుణం అన్నారు. ప్రభుత్వం ప్రవళిక కుటుంబానికి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## సింగోటం విద్యార్థికి పాలమూరు యూనివర్సిటీ నుండి డాక్టరేట్





**కొల్లాపూర్ డిసెంబర్ 19 ప్రజా జ్యోతి**

పాలమూరు యూనివర్సిటీలో రసాయన శాస్త్ర విభాగంలో పనిచేస్తున్న సీనియర్ అధ్యపకురాలు డా నూర్జహాన్ అసోసియేట్ ప్రొఫెసర్ పర్యవేక్షణలో రమేష్ బయోజెనిక్ సింథెసిస్ ఆఫ్ మోనో మరియు బైమెటాలిక్ నానోపార్టికల్స్ ప్రిపరేషన్ ఫ్రమ్ అగ్రో-వేస్ట్ ఎక్స్ట్రాక్ట్స్ ఫర్ కటలైటిక్ మరియు బయోమెడికల్ అప్లికేషన్స్ అనే అంశం పై పిహెచ్డి వైవా-వోస్ ఉస్మానియా యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ మురళధర్ రెడ్డి ఎక్సటర్నల్ ఎగ్జామినార్ ఆధ్వర్యంలో పూర్తి చేశారు. రమేష్ స్వస్థలం నర్సాయిపల్లి గ్రామం ఆయన తల్లిదండ్రులు ఉసెనమ్మ, రాములు వ్యవసాయ ఆధారం

ఈయన నర్సాయపల్లి గ్రామంలో ఏడవ తరగతి మరియు సింగోటం గ్రామంలో పదవ తరగతి పూర్తిచేశారు. ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ వనపర్తి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లో పూర్తి చేశారు పీజీ ఉస్మానియా యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగంలో పూర్తి చేశారు. నెట్ లో అర్హత సాధించడం ద్వారా పాలమూరు యూనివర్సిటీలో కెమిస్ట్రీ విభాగంలో 2021లో పిహెచ్డి అడ్మిషన్ పొందారు. ప్రస్తుతం జీడీసీ నర్సాపూర్‌లో కెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో నానో పార్టికల్స్ ముఖ్య భూమిక వహిస్తాయని చేసిన పరిశోధన ఫలితాలు రైతాంగానికి ఉపయోగపడి రైతు దిగుబడిని పెంచే విధంగా ఉండాలని పరిశ్రమల నుంచి వెలువడిన వ్యర్థపదార్థాలను శుద్ధి నేల సారవంతం పెంచడం లో ఈ నానో పార్టికల్స్ ముఖ్య భూమిక పోషిస్తాయని అన్నారు. ఈయన చేసిన పరిశోధన పత్రాలు పలు అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. కార్యక్రమంలో ఉప కులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్. రిజిస్ట్రార్ ఆచార్య రమేష్ బాబు. పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కే ప్రవీణ. అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ చంద్ర కిరణ్ ,ప్రిన్సిపల్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి. విభాగాధిపతి డాక్టర్ విజయలక్ష్మి. అధ్యాపకులు డాక్టర్ ప్రదీప్ డాక్టర్ రామ్మోహన్. డాక్టర్ రవికుమార్,డాక్టర్ సిద్ధిరాములు గౌడ్. విద్యార్థులు పాల్గొన్నారు

## ఓటమి తర్వాత కూడా మాట నిలబెట్టుకున్న వెంకటేష్



**చిన్నంబావి, డిసెంబర్ 19( ప్రజా జ్యోతి):**

సర్పంచ్ ఎన్నికల్లో ఓటమి పాలైనా ప్రజాసేవ పట్ల తన నిబద్ధతను చాటుకున్నారు దగడపల్లి గ్రామానికి చెందిన చింతల వెంకటేష్. చిన్నంబావి మండలం దగడపల్లి గ్రామపంచాయతీలో ఈ నెల 17న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన ఆయన ఓడిపోయినా, ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం ప్రారంభించారు. గ్రామంలో త్రాగునీటి సమస్యకు పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో, వెంకటేష్ స్వయంగా ఖర్చు చేసి బోరు వేయించారు. శుక్రవారం బోరు లో సుమారు వాటర్ రెండున్నర ఇంచులు మేరకు సమృద్ధిగా నీరు రావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో గ్రామానికి రెండు త్రాగునీటి వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ,

“గెలుపు%-%ఓటములు రాజకీయాల్లో సహజం. కానీ నా పుట్టిన ఊరికి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం నా బాధ్యత. ప్రజల సహకారంతో పాటు మంత్రి జూపల్లి సహాయంతో త్రాగునీటి వసతి, వీధిలైట్లు, పాఠశాలల్లో కంప్యూటర్ క్లాసులు వంటి అభివృద్ధి పనులకు నా వంతు సహకారం అందిస్తాను,” అని తెలిపారు. పదవి లేకున్నా గ్రామాభివృద్ధికి కట్టుబడి పనిచేయడం అభినందనీయమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ప్రజాసేవే తన లక్ష్యమని చింతల వెంకటేష్ మరోసారి నిరూపించారని గ్రామస్తులు అన్నారు.



## పెద్దమారూర్ గ్రామ ప్రజలు నాపై నమ్మకంతో గెలిపించినందుకు ధన్యవాదాలు

### -గ్రామ సర్పంచ్ కేతపాగ జయమ్మ -లక్ష్మయ్య

**చిన్నంబావి, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి):**

చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామ పంచాయతీలో జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో కేతపాగ జయమ్మ%-%లక్ష్మయ్య ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ కేతపాగ జయమ్మ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన పెద్దమారూర్ గ్రామ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు తనపై ఉంచిన విశ్వాసాన్ని వృథా చేయకుండా బాధ్యతాయుతంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో ఉన్న మౌలిక సదుపాయాల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తూ, పెద్దమారూర్ గ్రామ పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.



# డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం

### -ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి ముస్లింల కృతజ్ఞతలు

**నాగర్ కర్నూల్: డిసెంబర్ 19 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వక్ఫ్ కాంప్లెక్స్ ముందు నుంచి డ్రైనేజీ నిర్మాణ పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు సుమారు 16 ఎకరాలలో విస్తరించి ఉన్న ముస్లింల ఖబ్రిస్తాన్ లో వర్షపు నీరు నిలుస్తూ ఎవరైనా మృతి చెందితే వారి అంతక్రియలు చేపట్టడానికి తీవ్ర ఆటంకంగా మారింది.గతంలో నీరు బయటకు వెళ్లే దారులు ఉన్నా క్రమక్రమంగా ఆ దారులను మూసి దుకాణాలుగా ఏర్పాటు చేయడం వల్ల ఖబ్రస్తాన్ లోని సమాధుల మధ్య నీరు నిలుస్తుంది.దీనికి తోడు వక్ఫ్ కాంప్లెక్స్ దుకాణాలలోని హోటల్లు, ఇతర వ్యాపారులు డ్రైనేజీ లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం పనులు ప్రారంభం కావడంతో దుకాణదారులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.సుభాష్ చికెన్ సెంటర్ పక్కన నీరు వెళ్లడానికి డ్రైనేజీ ఉన్నా నిర్వహణ లోపం కారణంగా డ్రైనేజి

మూసుకుపోయి నీరు వెళ్లే దారి లేక సమాధుల మధ్య నీరు ఇంకి తీవ్ర ఇబ్బందులను పడాల్సి వచ్చింది.ముస్లిం సంఘాల బాధ్యులు,మాజీ కౌన్సిలర్ మహమ్మద్ నిజాం,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఎమ్మెల్యే డా.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి,ఎమ్మెల్సీ కూచకుల్ల దామోదర్ రెడ్డిల దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి శ్రీపురం రోడ్డు చౌరస్తా నుంచి సుభాష్ చికెన్ సెంటర్ వరకు డ్రైనేజీ నిర్మాణానికి నిధులను



మంజూరు చేశారు.ఇట్టి పనులను మున్సిపల్ అధికారుల పర్యవేక్షణలో శుక్రవారం డ్రైనేజి

నిర్మాణ పనులను ప్రారంభించారు.డ్రైనేజీ నిర్మాణం కోసం సహకరించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి,ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించే విధంగా సహకరించిన కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ మహమ్మద్ నిజాం,వక్ఫ్ కాంప్లెక్స్ కమిటీ అధ్యక్షుడు నాసర్ మోహియోద్దీన్,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు,పట్టణ ముస్లింలు,వక్ఫ్ కాంప్లెక్స్ టెనెంట్స్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గెలిస్తే పదవి ఓడితే అనుభవం

**ఓటమి కన్నీళ్లు తెప్పించవచ్చు కానీ**
**మీ పట్ల ప్రేమను,నమ్మకాన్ని**
**అభిమానాన్ని తీసుకుపోలేదు**
**నా వెంట ఉన్న ప్రతి ఓటర్లకు శతకోటి వందనాలు**
**బిఆర్ఎస్ పార్టీ పెంట్లవెల్లి మండల అధ్యక్షులు పోతుల వెంకటేశ్వర్లు**

**కొల్లాపూర్ డిసెంబర్ 19 ప్రజా జ్యోతి**

మల్లేశ్వరం వేమకల్ గ్రామ ప్రజలకు నమస్కారములు 14వ తేదీన జరిగిన రెండవ దిశ స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో మల్లేశ్వరం వేమకల్ గ్రామ ప్రజలు టిఆర్ఎస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా పోతుల శారద కు అవకాశం కల్పించిన గ్రామ ప్రజలకు గెలుపు కోసం ప్రత్యక్షంగా పరోక్షకంగా పనిచేసిన పార్టీ కార్యకర్తలు శ్రేయోభిలాషులు గ్రామ ప్రజలు అందరికీ ప్రత్యేకమైన శతకోటి అభినందనలు. మన గ్రామంలో ఏ సమస్య ప్రజలకు వచ్చిన నేను ప్రజల ముందుండి సమస్యను పరిష్కరించే విధంగా ముందు ఉంటాను పార్టీ నిబంధనలతో సిద్ధాంతాల దిశతో ముందుకు సాగి నిరంతరము పనిచేస్తానని ప్రజలకు కార్యకర్తలకు అభిమానులకు మాట ఇస్తున్నాను. ఓటమి గెలుపు సహజమే ఓటమి మనకు భవిష్యత్తు ప్రణాళికగా ఓటమే ముందు దారి చూపింది అని మనం గుర్తించుకోవాలి ఎందుకంటే ఇంకా భవిష్యత్తులో రాబోయే విజయాలకు ఈ ఓటమే గెలుపుకు పునాది గెలిస్తే పదవి వస్తుంది



ఓడిపోతే అనుభవం వస్తుంది అన్నంతరంనా ప్రతి ప్రయత్నం ఈ గ్రామం కోసమే గెలుపు రాకపోయినా మీకోసం నిలబడే మనసు మాత్రం ఎప్పటికీ మారదు మీరే నా బలం మీ తీర్పుకు నాకు బాధాకరమైన సరే కాని పూర్తిగా ఆహ్వానిస్తున్నాను.నాకు సపోర్టుగా ఉన్న శ్రేణులకు,నా గెలుపు కోసం ఆకలి నిద్రలు లెక్క చేయక అహర్నిశలు పనిచేసిన పార్టీ హృదయాలకు శిరసు వంచి నమస్కరిస్తున్నమాన గ్రామ ఓటర్ మహాశయులందరికీ హృదయపూర్వకంగా ధన్యవాదములుఏది ఏమైనా నైతిక విజయం మాదే.

# రోగులకు ఆధునిక ల్యాబ్ సేవల సౌకర్యానికి కృషి

### -అత్యవసర ఆధునిక బెడ్ల సౌకర్యాన్ని పెంచుతాం

### -డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ వి.శేఖర్

**నాగర్ కర్నూల్: డిసెంబర్ 19ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ప్రస్తుత జనాభాకు అనుగుణంగా,అవసరమైన ఆధునిక ల్యాబ్ సేవల సౌకర్యం,రోగులకు మెరుగైన చికిత్సకు ఆధునిక అత్యవసర బెడ్ల సంఖ్యను పెంచుటకు నిర్ణయించామని ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్ తెలిపారు. శుక్రవారం బయోకెమిస్ట్రీ,మైక్రోబయాలజీ,పథా లజీ డిపార్ట్మెంట్ విభాగాదిపతులతో అత్యవసర సమావేశం నిర్వహించి ఆసుపత్రి లో వున్న ల్యబ్ సౌకర్యాలు సేవలు ప్రస్తుత పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి,ఒకేచోటికి మార్చి అదునీకరించాలని నిర్ణయించినట్లు తెలిపారు.అదేవిదంగా ఐ.సి.యు

బెడ్ లను పెంచాలని,వాటిని ఆదునీకరించాలని పై విషయాలపై ఒక సమగ్ర నివేదిక తయారు చేసి త్వరలో స్థానిక ప్రజా ప్రతినిధులను,ఎమ్మెల్యేలను మరియు జిల్లా కలెక్టర్ ను కలిసి వివరించాలని నిర్ణయించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో వివిధ విభాగాధిపతులు డాక్టర్ ఫైహేదా,డాక్టర్ శిరీష,డాక్టర్ గణేశ్,డాక్టర్ శ్రీకాంత్,సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ రవిశంకర్,ఆర్.ఎం.ఓ డాక్టర్. రోహిత్,వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.



## కాంగ్రెసు నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన రాంపూర్ గ్రామ యువకులు



**నర్వ డిసెంబర్ 19 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన 20 మంది యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు వరుస తో పాటు 20 మంది యువకులు కాంగ్రెస్ పార్టీ నీ వీడి టిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పుకుని పార్టీలో చేరారు, శుక్రవారం నర్వ లోని వీఆర్ఎస్ మండల నాయకులు దండు అయ్యప్ప కాంపౌండ్ లో , టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మణ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీలో రాంపూర్ గ్రామస్తులు చేరారు, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, వెంకటేష్, మాజీ ఎంపిటిసి, లలిత గౌడ్,చిట్టెమ్మ., ఎల్ శంకర్ చిన్న శంకర్, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు

## ఫ్రైడే- డ్రై' కార్యక్రమం



**చిన్నంబావి, డిసెంబర్ 19 ( ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండలంలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో 'ఫ్రైడే%-%డ్రై' కార్యక్రమం యథావిధిగా కొనసాగుతోంది. శుక్రవారం ఉదయం విద్యార్థులు, హాస్టల్ వర్కర్లు, గ్రామస్తుల భాగస్వామ్యంతో హాస్టల్ గదులు, బాత్రూములు, టాయిలెట్లు, పరిసరాలను ఫినాయిల్తో శుభ్రం చేసి, అవసరమైన చోట బ్లీచింగ్ పౌడర్ చల్లారు.ఈ సందర్భంగా ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ కార్యక్రమాన్ని యజ్ఞంలా భావించి నిరంతరంగా కొనసాగిస్తున్నామని, ప్రజలందరూ తమ ఇల్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచితే వ్యాధులకు దూరంగా ఉండవచ్చని అన్నారు. అనంతరం నాటిన మొక్కలకు నీళ్లు పోశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్తులు, వర్కర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నర్వ గ్రామ సర్పంచు ఉపసర్పంచలను సన్మానించిన ఎంపీడీవో శ్రీనివాసులు

**నర్వ డిసెంబర్ 19 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్, హనుమంత రెడ్డిని, ఉప సర్పంచ్ దండు అజయ్ని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు, ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి, ఎంపిడిఓ శ్రీనివాసులు మాట్లాడుతూ, నర్వ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలోని ఇళ్ల మధ్యన ఊర. పందుల బెడద అధికంగా ఉందన్నారు గ్రామములో చాలా ఉందని వాటిని గ్రామ చివరిలో ఉంచి పెంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్వ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

